www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 28, ఫిబ్రవరి 2025 పేజీలు: 04



## ముఖ్యమంత్రి సభను

# విజయవంతం చేయాలి..

- ఎమ్మెల్యే మేఘారెడ్డి అభినందనీయులు
- ఎస్ఎల్‌బిసి ప్రమాదంపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు
- రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



వనపర్తి ప్రతినిధి,
(నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 27:

వనపర్తి నియోజకవర్గానికి మొట్టమొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై సుమారు 1000 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి అభినందనీయులని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మార్చి 2న, సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రానుండడంతో గురువారం స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డితో పాటు నాగర్ కర్నూల్ మిగతా 2లో..

# అధైర్య పడొద్దు.. అండగా నేనుంటా

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వివరాలు 04లో..





## కాంగ్రెస్ పార్టీని

# వీడే ప్రసక్తే లేదు

## పార్టీ మార్పుపై వస్తున్న వార్తలను ఖండిస్తున్నాం



- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల నాయకత్వంలో కాంగ్రెస్ కోసం పని చేస్తాం: కాకిరాల హరి ప్రసాద్
- వచ్చే ఎన్నికల్లో 6 జెడ్పిటిసిలు 6 ఎంపీపీలను సర్పంచులను ఎంపిటిసి లను భారీ మెజరిటితో గెలిపించుకుంటాం
- విలేకరుల సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ హరిప్రసాద్, సీనియర్ నాయకులు కిషోర్ రెడ్డి
- నేను తిట్టినట్టు ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఎవరు తిట్టలేదు : కాకిరాల హరి ప్రసాద్
- కాంగ్రెస్ నాయకులమంత ఐక్యతతో ఉంటూ ఒకే కుటుంబంల ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో పని చేస్తాం: కాకిరాల, కిషోర్ రెడ్డి

తొర్రూరు
(నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి27:

పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారాలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని డిసిసిబి డైరెక్టర్, తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డిలు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమపై పార్టీ మారుతున్నట్లు వచ్చిన వార్తలు వాస్తవం కాదని, దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మా కుటుంబంలో శుభకార్యాలు, సొంత పనులు ఉండడంవల్ల పార్టీ కారక్రమాల్లో పాల్గొనలేదని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రెడ్డి లను కొన్ని మిగతా 2లో..






# కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదు

(మొదటిపేజీ తరువాయి..)

రోజులు కలవకపోవడంతో కొంతమంది వారి స్వార్థాల కోసం తమపై దుష్ప్రచారాలు చేశారని వారు అన్నారు. తాము కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకం కాదని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రతిరోజు యశస్విని, ఝాన్సీ రెడ్డిలతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. విలేకర్లు అడిగిన ప్రశ్నకు కాకిరాల హరిప్రసాద్ మాట్లాడుతూ మాజీ మంత్రి దయాకర్ రావు ఓ పెళ్లి ఫంక్షన్ లో కలిసి తమ్మి బాగున్నావా అంటే బాగున్నాను అని మాట్లాడితే పార్టీ మారుతున్నట్లు కొంత మంది కావాలనే ప్రచారాలు చేశారని అన్నారు. అట్లా అనుకుంటే నేను తిట్టినట్టు ఎర్రబెల్లి



దయాకర్ రావును ఎవరు తిట్టలేదు అని కాకిరాల హరి ప్రసాద్ సమాధానం ఇచ్చారు, మేము కాంగ్రెస్ నాయకులమంతా అందరం కలిసి మెలిసి ఉంటూ ఐక్యతతో ఉంటూ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 6 ఎంపీపీ, 6 జెడ్పిటిసి, సర్పంచ్, ఎంపిటీసీలను గెలిపించుకుంటామన్నారు. ఇప్పటికైనా కొంత మంది తమపై దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, ఎర్రబెల్లి రాఘవరావు, చాపల బాపురెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి, మాజీ మున్సిపల్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, శ్రీనివాస్ చారి, అరవింద్, వెంకన్న యాదవ్, బంగారు శంకర్, మహేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిదిరాల రవి, హేమంత్ నాయక్, ఆకుల రవి, మాలోత్ శంకర్, మల్లారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కలెక్టర్ ఆదర్శ్ సురభి లతో సీఎం సభాస్థలిని పరిశీలించారు. అలాగే 60 కోట్లతో నిర్మించే ప్రభుత్వ బాలుర హై స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల కాలంలోనే ఎమ్మెల్యే మెగా రెడ్డి ఇప్పటికే 377 కోట్లు మంజూరు చేయించుకోగా నూతనంగా మరో 921 కోట్లు మంజూరు చేయించారని ఇంత పెద్ద ఎత్తున నిధులు రాబట్టడంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రజల తరపున గొప్ప నాయకుడని కొనియాడారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారానికోసారి ముఖ్యమంత్రి, మంత్రులను కలిసి నిధులు మంజూరు చేయించుకోవడంలో అలుపెరుగని పోరాటం చేస్తున్నాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు బాగా కృషి చేయాలని కోరారు.

**ఎస్ఎల్బిసిపై బిఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత లేదు**

శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ (ఎస్ఎల్బిసి) సొరంగ ప్రమాదంపై బిఆర్ఎస్ నాయకులకు మాట్లాడి అర్హత లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వ హయాంలో సొరంగ మార్గాన్ని పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభించిన సొరంగ మార్గాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే అసంపూర్తిగా మిగిలించి పోయిందని అదే సమయం లో కాళేశ్వరం వివిధ ప్రాజెక్టుల్లో వందల కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని పూర్తిచేసి ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని విస్మరించారని తెలిపారు. ఎస్ఎల్బిసి పూర్తి అయితే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని చెప్పారు. సొరంగ మార్గంలో ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సుమారు 11 ఏజెన్సీల నుంచి నిపుణులను పంపించి నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారని తాము కూడా సుమారు 13 కిలో మీటర్లు లోపలికి వెళ్లి పరిశీలించామన్నారు. ఒకటి రెండు రోజుల్లో ప్రమాద బాధితులను గుర్తించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షులు చందర్ తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

## చలివేంద్రం ప్రారంభించిన ఎంపీఓ సూర్యనారాయణ

నేటి ఫోకస్ న్యూస్, తిరుమలయపాలెం, ఫిబ్రవరి 27.

వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందనియమని మండల పంచాయితీ ఆఫీసర్ సూర్యనారాయన అన్నారు. ప్రతి గ్రామంలో చలి వెంద్రాలను ఏర్పాటు చేయాలని మండల అధికారుల ఆదేశాల మేరకు గురువారం కాకరవాయి పంచాయతీ కార్యదర్శి అంబాల అంజయ్య కాకరవాయి లోని ఐలమ్మ సెంటర్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.




చలివేంద్రాన్ని మండల పంచాయతీ ఆఫీస్ సూర్యనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని



తీర్చేందుకు మండల అధికారులు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కాశీ విశ్వేశ్వర దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



ఫోకస్ న్యూస్ ( సికింద్రాబాద్) ఫిబ్రవరి 26



బౌద్ధ నగర్ పార్సీగుట్ట అశోక్ నగర్ లో కాశీ విశ్వేశ్వర దేవాలయం లో మహాశివరాత్రి సందర్భంగా అన్నదానం ఈ రోజు 9 గం.ల నుంచి 11గం.లవరకు, 1000 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గుడి ఇన్చార్జి మృత్యుంజయ, గ్రేటర్ వారసిగూడ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొమ్మ నరేంద్ర, మాట్లాడుతూ నిత్యం పరమశివుడిని పూజిస్తే సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో కలిగి ఉంటారని తెలియజేశారు.

అన్నదాన ఏర్పాటు లో సహకారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ యొక్క కార్యక్రమంలో భోగ రమేష్, పద్మ లావణ్య, ఈశ్వర్, గంజి నవీన్, అశోక్ నగర్ కమ్యూనిటీ అధ్యక్షుడు పిట్టల ఓం ప్రకాష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు 27

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంత వాతావరణలో ముగిసింది. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరిగిన ఎన్నికల్లో 97 శాతం ఓటింగ్ నమోదయింది. మండలంలో 34 మంది ఓటర్ల ఉండగా 33 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 05 మందిని ఎన్నికల నిర్వాహకోసం పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. పోలింగ్ కేంద్రాన్ని సీఐ గణేష్, స్థానిక ఎస్సై క్రాంతికిరణ్ కేంద్రాన్ని సందర్శించారు





# సీఎం అద్దె నివాసం పరిశీలన

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తిలో అద్దెకు నివాసం ఉన్న ఇంటిని గురువారం ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లురవి లు పరిశీలించారు. సీఎం సోదరుడు భూపాల్ రెడ్డి వనపర్తి లో పోలీసు ఉద్యోగం చేస్తూ తన సోదరులను తన దగ్గరే ఉంచుకొని విద్యాభ్యాసం చేయించారు. ఆ సమయంలో వల్లభ్ నగర్ కాలనీలోని బోయ మషన్న నివాసంలో సుదీర్ఘకాలంగా వారు అద్దెకు ఉండేవారు. రేవంత్ రెడ్డి సీఎం అయినప్పటికీ వనపర్తి పాత జ్ఞాపకాలను తన చిన్ననాటి మిత్రులతో గుర్తు చేసుకుంటూ అద్దెకు నివాసం ఉండే బోయ మషన్నను గుర్తు చేస్తారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి హెూదాలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం మార్చి 2న, వనపర్తికి రానున్న ఆయన తాను చిన్నప్పుడు నివాసం ఉండే ఇంటికి తప్పకుండా వెళ్తానని ఎమ్మెల్యే మేఘారెడ్డికి సూచించడంతో ఎమ్మెల్యే గురువారం ఆయన నివాసం ఉన్న మషన్న కోడలు పార్వతమ్మను కలిసి ఇంటిని పరిశీలించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఎల్ ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

ఫోకస్ న్యూస్ ( జహీరాబాద్) ఫిబ్రవరి 27



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రంజోల్ శివ మార్కం%ట%డేశ్వర టెంపుల్ లో ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు శివపార్వతుల కళ్యాణం రంగ రంగ వైభవంగా జరగడం జహీరాబాద్ నుంచి వచ్చిన అతిథులు గ్రామస్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అతిథులు ఈ కళ్యాణంలో పాల్గొనడం జరిగింది వచ్చినవారికి పద్మశాలి కమిటీ అధ్యక్షులు మదాస్ రామచందర్ కోట రమేష్ కర్త శ్రీనివాస్ నాగుల శ్రీనివాస్ కోట శ్రీనివాస్ భీమిలికేట్ సత్యం నాగుల కృష్ణ గుండు సంగమేశ్ దోమల ప్రవీణ్ గ్రామ అతిథులు భీమశంకర్ మద్దరాం రెడ్డి భాస్కర చారి చోవుల సంజీవరెడ్డి ఆధ్యాత్మిక ధర్మకర్త మఠం రాచయ్య స్వామి ప్రవచనం పురోహితులతో కళ్యాణం తతంత్రం సన్మాన కార్యక్రమాలు జరగడం జరిగినది సహకరించిన అందరికీ పద్మశాలి కమిటీ తరపున ధన్యవాదములు.

# మోతాదుకు మించి యూరియా వాడొద్దు..

## వ్యవసాయ అధికారి స్వామి నాయక్

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఫ్రీబ్రవరి 27



మోతాదుకు మించి యూరోయా వాడితే భూసారం దెబ్బ తింటుందని మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు అవుతాపురం, పోచంపల్లి గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం స్వామి నాయక్ మాట్లాడారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు విక్రయించాలన్నారు. విక్రయాలు చేపట్టిన ఎరువులకు విధిగా రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సరైన రసీదులు ఇవ్వని ఫర్టిలైజర్ షాప్ విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ఈ రవిలో సరిపడా యూరియా అందుబాటులో ఉందన్నారు. పంటలకు యూరియా మోతాదుకు మించి వాడకూడదని సూచించారు. మొక్కజొన్నకు యూరియా అధికంగా వేయడం వల్ల మొక్క పెరుగుతుంది, కానీ దిగుబడి తగ్గుతుందన్నారు. అధిక పరిమాణంలో యూరియా వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. పంటల సాగులో రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. గడువు ముగిసిన ఎరువులు, పురుగు మందులు విక్రయించవద్దని, ఎక్స్‌పైరీ డేట్‌ను పరిశీలించిన తరువాతే రైతులకు అమ్మాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని స్పష్టం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికలు

కొడిపల్లి నేటి ఫోకస్ న్యూస్ కృష్ణ ఫిబ్రవరి 27


కౌడిపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన, ఎన్నికలకు ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం వివిధ గ్రామాల నుండి పట్టభద్రులు తరలివచ్చి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం జరిగింది, పోలింగ్ కేంద్రానికి సమీపంలో కాంగ్రెస్ పార్టీ టెంట్ ఏర్పాటు చేసుకొని, ఓటర్లకు సమస్యలు ఉంటే సహకరించడం జరిగింది ఇందులో మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రఘు, ప్రవీణ్ రెడ్డి, ఎంపీటీసీ పాషా, చంద్రం దుర్గా గౌడ్ పాల్గొనడం జరిగింది.



# అధైర్య పడొద్దు.. అండగా నేనుంటా..

## – మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతి నిధి సైదులు ఫిబ్రవరి 27



అధైర్య పడొద్దు.. పార్టీ కార్యకర్తలను కం టికి రెప్పల చూసుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలం లోని కొరిపల్లి గ్రామానికి చెందిన మట్టిపల్లి మహేష్ (30) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మహేష్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐల య్య, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, నాయకులు శ్రీరామ్ సంజయ్, విశ్వనాథుల జ్ఞానేశ్వరచారి, వెంకట్‌రెడ్డి, కూకట్ల యాక న్న, ధర్మారపు యాకయ్య ఉన్నారు.



## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

తొర్రూరు ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 27



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు తొర్రూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని మొత్తం 315 మంది ఓటర్లకు గాను 308 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీనిలో పురుషులు 218, మహిళలు 90 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగాయి. 97.80 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ప్రోసిడింగ్ అధికారి రవి తెలిపారు.

## నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

తొర్రూరు ఫోకస్ న్యూస్ ఫ్రీబ్రవరి 27



పట్టణంలోని బీరప్ప నగర్‌లో రూ. 6,80,000 వ్యయంతో నూతన ఫ్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు డిఇ మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ వేసవి కాలంలో అధిక లోడ్ వలన విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అధికారుల నేతృత్వంలో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ మధుసూదన్, ఏడి చలపతిరావు, జూనియర్ ఇంజనీర్ సుధాకర్, ఫోర్‌మెన్, కాంట్రాక్టర్ పనస ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.